

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 18 జూన్ 2026 పేజీలు : 8


# కన్నుల పండువగా గణపతి కల్యాణం





మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 17 : భక్తుల జయజయ ధ్వానాలు... వేద పండితుల మంత్రోచ్ఛ రణాలు నడుమ బుధవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో సిద్ధి బుద్ధి గణపతి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ఆలయ రజతోత్సవ వేడుకల్లో భాగంగా గణపతి కల్యాణం జరుగగా, ఆలయ పూజారి అశోక్ దంపతులు ఈతంతు నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతం, అభిషేకం నిర్వహించారు. భారాస రాష్ట్ర నాయకులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తా యన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2.11 లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గురుస్వా ములు హరిదాస్, వైద్య రాజు, కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, దీపక్ కుమార్, సోహైల్, వెంకట రమణ, భారాస నాయకులు కృష్ణారెడ్డి, మాణిక్యరెడ్డి, బాలాగౌడ్, ఆలయ బాధ్యులు వీర్ కుమార్, రాగి చక్రపాణి, గంగ లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్, పార్థివనాథ్, రాజన్ , జగదీష్, ఉప్పల శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్



**మెదక్ అభివృద్ధి సారథి ఏమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**

**"కోట్ల నిధులు తెచ్చి పనులు చేస్తున్న మీలాంటి మాకు కావాలి, కేవలం ఆరోపణలు చేసే నాయకులు వద్దు".**

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 7 కోట్ల 50,000 రూపాయలు నిధులు తెచ్చి 81 పాఠశాలలకు రక్షణ గోడలు**

**10 ఏళ్ళు దీ=లా చేయలేనిది 2 ఏళ్లో సాధించిన నాయకుడు**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 17**

"ప్రజా సేవయే పరమావధి" అని నమ్మే నాయకుడు, మెదక్ శాసనసభ్యులు లిడా. మైనంపల్లి రోహిత్ రావు లి మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. మెదక్ జిల్లా భవిష్యత్తు అయిన పిల్లల భద్రత కోసం, గ్రామ పాలనకు వెన్నెముక అయిన స్కూలు భవనాల రక్షణ కోసం ఏమ్మెల్యే పట్టుబట్టి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద 7 కోట్ల 50 వేల రూపాయలు తీసుకువచ్చారు. దీనితో 81 పాఠశాలలు,

- మిగతా3లో

# ముగింపు దిశగా ధాన్యం కొనుగోళ్లు

**జిల్లా రైతులకు 846.00 కోట్ల రూపాయలు చెల్లింపు**

**507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. కేంద్రాలలో కొనుగోలు పూర్తి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 17: ధాన్యం కొనుగోలు ముగింపు దశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా 93,950 మంది రైతుల నుంచి, 4,10,166.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 81,301 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 846.00 కోట్లు జమచేశామన్నారు. బుధవారం వరకు 507 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామ న్నారు.రైతులు అధైర్య పడోద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలుకు సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

# తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి

**సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ పై అవగాహనా ఉండాలి**

**జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 17:**

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ – 2026 అమలుపై మెదక్ జిల్లా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్– 2026 ఏప్రిల్, 1 2026 నుండి దేశవ్యా ప్తంగా అమలులోకి వచ్చాయన్నారు.. మెదక్ జిల్లా లోని 492 గ్రామ పంచాయితీలలో

- మిగతా3లో

# ఫంక్షన్ హాల్ కాదు.. అది గృహ నిర్మాణమే

### ఇంటి యజమాని అసనోద్దీన్ ఆవేదన
### నోటీసులు ఆ 60 గజాల నిర్మాణానికే.. కమిషనర్





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణంలోని 6వ వార్డు ఖాజీ గల్లీలో తాను నిర్మిస్తున్నది ముమ్మాటికీ నివాస గృహమేనని, కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నట్లు అది ఫంక్షన్ హాల్ ఎంతమాత్రం కాదని ఇంటి యజమాని మహమ్మద్ అసనోద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో సమావేశమై మాట్లాడుతూ.. తనకున్న టెంట్ హౌస్ వ్యాపార సామగ్రిని భద్రపరుచుకునేందుకే ఓ విశాలమైన హాలును నిర్మిస్తున్నానని, దాన్ని చూసి కొందరు తప్పుడు ఫిర్యాదులు చేశారని వాపోయారు. ఏకంగా వెయ్యి గజాల్లో ఫంక్షన్ హాల్ కడుతున్నారన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, అది కేవలం 423 గజాల స్థలమేనని ఆయన స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా తనపై కొందరు సృష్టిస్తున్న వదంతులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

**నోటీసులు ఆ 60 గజాలకే...**

వెయ్యి గజాల్లో ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో తమ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి కొలతలు వేశారని, అక్కడ 423 గజాల స్థలమే ఉందని నిర్ధారించినట్లు మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ తెలిపారు. మున్సిపల్ శాఖ నుంచి పొందిన ప్లాన్ అనుమతుల కంటే 60 గజాలు అదనంగా కడుతున్నట్లు విచారణలో తేలడంతోనే.. నిబంధనల ప్రకారం మంగళవారం సంబంధిత యజమానికి నోటీసులు జారీ చేశామని ఆయన వెల్లడించారు. అధికారుల కొలతల్లోనూ వాస్తవాలు తేలినందున, ఇకనైనా తప్పుడు ప్రచారాలు కట్టిపెట్టాలని బాధితుడు కోరాడు.

## హోండా ఆక్టివా ను డికొట్టిన టీవి ఎస్ ఎక్సల్

### తీవ్రంగా గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్





కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 17: మండలంలోని అప్పాజీపల్లి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో కొల్చారం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన కనుకుంట్ల లక్ష్మణ్ కొల్చారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా బుధవారం మధ్యాహ్నం లోక్ అదాలత్ డ్యూటీ నిమిత్తం టీఎస్ 02ఈ 26505 హోండా యాక్టివా స్కూటీపై మెదక్ కోర్టు కు వెళ తుండగా అప్పాజీపల్లి గ్రామ హనుమాన్ గుడి వద్ద ఎదురుగా టీవీఎస్ ఎక్సెల్ పై వస్తున్న వెంకటాపూర్ గ్రామానికి చెందిన పెద్దోల్ల భూమయ్య హెడ్ కానిస్టేబుల్ ను అక్టివా ను బలంగా ఢీకొట్టాడు. దీంతో హెడ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ క్షతగాత్రులను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోహినోద్దీన్ తెలిపారు.

## నిరుపేదలకుసొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. పి చంద్రశేఖర్ రెడ్డి



**కల్హే ర్. 17. జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని ఖానాపూర్, గ్రామ పంచాయతీ లో --- రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి చెప్పినట్లే, పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ వ్యాఖ్యలు ఖానాపూర్ గ్రామ పంచాయతీలోని నాగురి వినోద్ గారి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని చేసారు. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు, ప్రభుత్వం అర్హులైన ప్రతి కుటుంబానికి “ఇందిరమ్మ ఇళ్ల” పథకం ద్వారా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కొత్త గృహంలో కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతినిధి వివరములతో ఖానాపూర్ గ్రామంలో పలు స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుంది. ఎంఈఓ లక్ష్మణ్





**అల్లాదుర్గం జూన్ 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు మెరుగైన విద్య అందుతుందని ఎంఈఓ లక్ష్మణ్ తెలిపారు. మండల పరిధిలోని చేవెళ్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్చేందర్, గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులకు సరైన పత్రాలు లేకుంటే కఠిన చర్యలు.

ఎస్సై శంకర్




**అల్లాదుర్గం జూన్ 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన స్కూల్ బస్సులకు అన్ని డాక్యుమెంట్లు, సరైన ఫిట్నెస్ కలిగి ఉండాలని ఎస్సై శంకర్ కోరారు. బుధవారం అల్లాదుర్గం పరిధిలోని డాన్ బాస్కో, శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్ బస్సులను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యజమానాన్ని నమ్మి వారి పిల్లలను బస్సుల్లో పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ప్రతి చిన్నారి భద్రత మనందరి బాధ్యత అని, పాఠశాల వాహన డ్రైవరులు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అతివేగం ప్రమాదకరమని వేగ నియంత్రణ పాటిస్తూ, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడే రాదని, మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య తదితరులు ఉన్నారు.

# తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి.

-మొదటిపేజీ తరువాయి

ఈ నూతన నియమాల ప్రకారం ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయ తీకి అందజేయడం తప్పని సరి అని తెలిపారు.చెత్తను వేరు చేయకుండ ఇస్తే గ్రామ పంచాయతీ సిబ్బంది తీసుకోరు. ఎవరైనా రోడ్లమీద చెత్త వేస్తే రూ.500/- ఫైన్ విధించ బడును. అని వివరించారు.

**గతంలో చెత్తను మూడు రకాలుగా వేరు చేసేవారు. అయితే ప్రస్తుతం నాలుగు రకాలుగా వర్గీకరించాలి.**

1. 566(తడి వ్యర్థాలు):
కట్ చేసిన కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పండ్ల వ్యర్థాలు, పూలు, ఆకులు మరియు ఇతర జీవ వ్యర్థాలు.

2. 566 (పొడివ్యర్థాలు) :
పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, లోహాలు, గాజు, చెక్క, వస్త్రాలు మరియు ఇతర రీసైక్లింగ్ చేయదగిన వ్యర్థాలు.

3. (పారిశుధ్య వ్యర్థాలు):
డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు, కండోమ్స్ మరియు ఇతర వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వ్యర్థాలు.

4. 555 (ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు):
వాడిన ఇంజెక్షన్లు, మెడికల్ వ్యర్థాలు, రసాయన మందుల ఖాళీ డబ్బాలు, రంగుల డబ్బాలు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, ఎలక్ట్రికల్ వైర్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఫ్రిజ్లు, వాషింగ్ మెషీన్లు, రైస్ కుక్కర్లు, ఎయిర్ కూలర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలు.

గ్రామ స్థాయిలో సర్పంచ్లు మరియు వార్డు సభ్యులు లీడ్ ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విధిగా దీనిని పాటించాలి. గ్రామ స్థాయి అధికారులు దీని గురించి తమ స్టేక్ హోల్డర్స్ కు వివరించాలి. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ కోసం ఉపయో గించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలి. సేకరించిన చెత్తను గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలన్నారు.

తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి. పొడి చెత్తను పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, మెటల్, గాజు, చెక్క మరియు వస్త్రాలుగా వేరు చేసి గుర్తింపు పొందిన రీసైక్లింగ్ ఏజెన్సీలకు పంపించాలి. ఇందుకోసం గ్రామ పంచాయతీలు సమీపంలోని ప్లాస్టిక్ మరియు ఇతర స్క్రాప్ డీలర్లు లేదా రీసైక్లింగ్ సంస్థలను గుర్తించి వాటితో ఒప్పందాలు చేసుకోవాలి.

శానిటరీ చెత్తను నిబంధనల ప్రకారం ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయాలి. ప్రత్యేక జాగ్రత్త చెత్తను కూడా వేరు చేసి అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలి. డంపింగ్ యార్డులలో వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే (ల్యాండ్ ఫీల్ ) విధానాన్ని గణనీయంగా తగ్గించడం ఈ నూతన నియమాల ప్రధాన లక్ష్యం. అదేవిధంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు (బల్క్ వేస్ట్ జనరేటర్స్ ) అనగా 20,000 చదరపు మీటర్లకు పైగా నిర్మాణ విస్తీర్ణం కలిగిన సంస్థలు, రోజుకు 40,000 లీటర్లకు పైగా నీటి వినియోగం చేసే సంస్థలు లేదా రోజుకు 100 కిలోగ్రాములకు పైగా వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను స్వయంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సి ఉంటుంది. మన జిల్లాలో నేటి వరకు (11) బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ ) ఆన్లైన్ సైట్ పోర్టల్ లో రిజిస్టర్ కాబడినాయి. మెదక్ జిల్లాలోని సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 అమలులో భాగస్వాములు కావాలని, గ్రామాలను పరిశుభ్రంగా మరియు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

# అభివృద్ధి అంటే కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మంజూరైంది.

**ఇది కేవలం నిధులు కాదు - ఏమ్మెల్యే దూరదృష్టి, ప్రజలపై ప్రేమకు నిదర్శనం.**

గత 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో మెదక్ పిల్లలు గోడలు లేని స్కూళ్లలో, భద్రత లేని ప్రాంగణాల్లో చదువుకున్నారు. కానీ డా. రోహిత్ రావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఫైలు కదిలించారు, అధికారులతో సమన్వయం చేశారు,

**మండలాల వారీగా ఏమ్మెల్యే గారి కానుక:**

1. పాపన్నపేట - 21 పనులు - ?2.00 కోట్లు
2. శంకరంపేట-ఆర్ - 18 పనులు - ?1.57 కోట్లు
3. హవేలీ ఘనపూర్ - 17 పనులు - ?1.38 కోట్లు
4. రామాయంపేట - 8 పనులు - ?75 లక్షలు
5. నిజాంపేట - 7 పనులు - ?45 లక్షలు
6. మెదక్ - 5 పనులు - ?50 లక్షలు
7. నర్సింగి - 5 పనులు - ?35 లక్షలు

ఏమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాటల్లో ఆయన లక్ష్యం: "నా కల ఒక్కటే - మెదక్ బిడ్డ ప్రతి ఒక్కరూ సురక్షితంగా, గౌరవంగా చదువుకోవాలి. పాఠశాల గోడ లేకపోతే పిల్లల భద్రత ప్రశ్నార్థకం. గత ప్రభుత్వం ఈ చిన్న విషయం కూడా పట్టించుకోలేదు. కానీ నేను ఏమ్మెల్యే గా ఉన్నంత కాలం మెదక్ అభివృద్ధిలో ఒక్క ఇసుక రేణువు కూడా వృథా కానివ్వను. విద్య, వైద్యం - ఇవి రెండూ నా ప్రాణం.ఉపాధి హామీ నిధులతో ఈ 7 కోట్ల పని చేయిస్తూనే, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం" అని ఆవేదనతో అన్నారు.

**ప్రజల గుండెల్లో ఏమ్మెల్యే**

ఈ వార్త తెలియగానే మెదక్ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సంబరాలు చేసుకుంటున్నారు. "10 ఏళ్ల మోసం చేసిన బీఆర్ఎస్ కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు రోహిత్ అన్న" అని ప్రజలు కొనియాడు తున్నారు.

# జోగిపేట ఎస్సై పాండుకు స్థానచలనం..

# ప్రజల మన్ననలు పొందిన అధికారికి వీడ్కోలు

**అందోలు, జూన్ 17, (ప్రజా జ్యోతి):** జోగిపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై పాండుకు స్థానచలనం జరిగింది. ఆయనను సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయానికి వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)గా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అదే సమయంలో సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో వీఆర్గా కొనసాగుతున్న గిరి శ్రీకాంత్ను జోగిపేట పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్గా నియమించారు. జోగిపేటలో విధులు నిర్వహించిన కాలంలో ఎస్సై పాండు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించారని స్థానికులు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై త్వరితగతిన స్పందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారని తెలిపారు. ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, వివాదాల సామరస్యపూర్వక పరిష్కారం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాల ఏర్పాటులో ఎస్సై పాండు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని స్థానికులు కొనియాడారు. ఆయన బదిలీ





వార్త తెలిసి పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, యువకులు విచారం వ్యక్తం చేశారు. కాగా కొత్తగా బాధ్యతలు చేపట్టనున్న ఎస్సై గిరి శ్రీకాంత్కు జోగిపేట ప్రజలు స్వాగతం పలుకుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# పీఏసీఎస్లో సన్న వడ్ల విత్తన బ్యాగుల విక్రయాలు ప్రారంభం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 17:** స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం సన్న రకం



వడ్ల విత్తన బ్యాగుల విక్రయాలను లాంఛనంగా ప్రారంభించారు.ఆర్ఎన్ఆర్ 15048,జెజీఎల్ 27356 రకాల విత్తన బ్యాగులను ఒక్కొక్కటి రూ. 1020 చొప్పున రైతులకు అందజేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి తెలిపారు. నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచామని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ మధు,బ్యాంకు స్టాఫ్ మహేష్ గౌడ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఈఓ మధు వెల్లడించారు.విత్తనాలు పరిమిత సంఖ్యలో ఉన్నందున ఆసక్తి గల రైతులు వెంటనే సంఘం కార్యాలయాన్ని సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# యూరియా బుకింగ్‌పై అవగాహన లేక రైతుల అవస్థలు

- ఎరువుల ధరల పెరుగుదలతో ఆందోళనలో రైతులు..
- సాగు ఖర్చులు భారం





**అందోలు, జూన్17, (ప్రజా జ్యోతి):** వానాకాలం సాగు పనులు ఊపందుకున్న వేళ రైతులు మరోసారి ఎరువుల కోసం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా యూరియా పంపిణీ కోసం అమలు చేస్తున్న యాప్ ఆధారిత బుకింగ్ విధానంపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఎరువుల ధరలు పెరుగుతున్నాయనే ప్రచారం రైతుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. పంటలు విత్తే సమయంలో రైతులకు అత్యవసరంగా అవసరమయ్యే యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలులో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారుతున్నాయి. యాప్‌లో నమోదు చేయడానికి భూ వివరాలు, మొబైల్ నంబర్ ధృవీకరణ, ఓటీపీ నమోదు వంటి ప్రక్రియలపై చాలామంది రైతులకు పూర్తి అవగాహన లేకపోవడంతో ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

**ఓటీపీ సమస్యలతో రైతుల ఇబ్బందులు**

భూ రికార్డుల్లో నమోదైన మొబైల్ నంబర్లు ప్రస్తుతం రైతులు ఉపయోగిస్తున్న నంబర్లకు భిన్నంగా ఉండటం వల్ల ఓటీపీలు ఇతర నంబర్లకు వెళ్లుతున్నాయి. దీంతో బుకింగ్ ప్రక్రియ పూర్తికాక రైతులు తిరిగి తిరిగి దుకాణాలకు రావాల్సి వస్తోంది. వృద్ధ రైతులు, సాంకేతిక పరిజ్ఞానం తెలియని రైతులు ఈ సమస్యతో మరింత ఇబ్బందులు పడుతున్నారు.

**ఎరువుల ధరలపై ఆందోళన**

ఇప్పటికే విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగి వ్యవసాయం భారంగా మారిందని రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎరువుల ధరలు కూడా పెరుగుతున్నాయనే వార్తలు రావడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. సాగు ఖర్చులు పెరిగితే పెట్టుబడి భారం మరింత అధికమవుతుందని, పంటకు గిట్టుబాటు ధర రాకపోతే నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమయానికి ఎరువులు అందకపోతే దిగుబడులపై ప్రభావం**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం పంట ఎదుగుదల దశల్లో సకాలంలో ఎరువులు వేయడం అత్యంత కీలకం. అవసరమైన సమయంలో ఎరువులు అందకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది. బుకింగ్ ప్రక్రియలో జాప్యం, సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఎరువులు పొందడంలో ఆలస్యం జరుగుతుండటంతో పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

**అవగాహన కార్యక్రమాలు అవసరం**

యాప్ ఆధారిత విధానం పారదర్శకతకు దోహదపడినా, గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించకుండా అమలు చేయడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. గ్రామ స్థాయిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, మొబైల్ నంబర్ మార్పులు సులభతరం చేయడం, ప్రత్యామ్నాయంగా మాన్యువల్ విధానాన్ని కూడా కొనసాగించడం అవసరమని సూచిస్తున్నారు.

**యూరియా సరఫరా సకాలంలో చేయాలి : రైతు ఈశ్వర్**

ఆందోలు మండలం రాంసానిపల్లి గ్రామానికి చెందిన రైతు ఈశ్వర్ తనకు ఉన్న సొంత భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వరి, పత్తి పంటలు సాగు చేస్తున్నానని, సాగు కోసం సుమారు 30 బస్తాల యూరియా, 20 బస్తాల ఇతర ఎరువులు అవసరమవుతాయని చెప్పారు. ప్రస్తుతం యూరియా బుకింగ్ విధానంపై సరైన అవగాహన లేక మాలాంటి కౌలు రైతులు ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో కొందరు రైతులు ముందుగానే కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా, చాలా విక్రయ కేంద్రాల్లో యూరియా నిల్వలు లేవని చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని కృత్రిమ ఎరువుల సరఫరాలో జాప్యాన్ని తొలగించాలని, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పంటల పెరుగుదల దశలో ఎరువులు అందకపోతే దిగుబడులపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు.

# విద్యా రంగంలో మరో కీలక ముందడుగుగా గీతం స్కూల్

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2026--27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలను ప్రారంభించినట్లు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు వెల్లడించారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యా రంగంలో మరో కీలక ముందడుగుగా గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. బహుళ అంశాల అభ్యాస వాతావరణాన్ని మరింత విస్తరించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో హైదరాబాద్ ప్రాంగణంలో పలు కొత్త కోర్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల బీఏ-బీఈడ్, బీఎస్సీ-బీఈడ్ కోర్సులతో పాటు, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్), బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ) వంటి కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలు, సామాజిక మార్పులకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు.

గీతం ప్రత్యేకతైన లిబరల్ ఎడ్యుకేషన్ విధానం ద్వారా విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా వివిధ విభాగాల్లో మేజర్, మైనర్ సబ్జెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తు అవసరాలకు తగిన నైపుణ్యాలతో పాటు విస్తృతమైన విజ్ఞానాన్ని పొందగలరని తెలిపారు.

గీతం ప్రవేశ పరీక్ష గాట్--2026తో పాటు టీజీ, ఏపీ ఈఏపీసెట్, ఎన్‌సెట్, నాటా, జేఈఈ, సీయూఈటీ, క్యాట్ తదితర జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ఆధారంగా కూడా ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ట్యూషన్ ఫీజు, వసతి, ఆహార ఖర్చుల్లో 100 శాతం వరకు స్కాలర్‌షిప్‌లు అందించే అవకాశం ఉందన్నారు.

జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష గాట్--2026 జూన్ 28న దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు జూన్ 26 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీతో పాటు కొత్తగా ప్రారంభించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా పలు కోర్సులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఫార్మసీ, సైకాలజీ, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్లు తెలిపారు. 350కి పైగా ప్రముఖ సంస్థలతో ఉన్న బలమైన అనుబంధాల ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడమే గీతం లక్ష్యమని, కొత్త కోర్సులు, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం ఆ దిశగా మరో ముందడుగని ప్రొఫెసర్ డి.ఎస్.రావు పేర్కొన్నారు.

## యువత దేశ భవిష్యత్తుకు వెన్నుముక

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



**జిన్నారం(ప్రజాజ్యోతి)** ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలని, కళాశాల స్థాయి నుంచే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకొని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కోరిక మేరకు అతి త్వరలో బెంచీలు అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమం



**రాయికోడ్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ప్రవేశాలను పెంచేందుకు నిర్వహించిన బడి బాట కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టి విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవల ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు శోభావతి, సక్కుబాయి, లలిత మాట్లాడుతూ..మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు గల ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ వర్కర్స్‌కు కనీస వేతనాలు 26వేలకు పెంచాలి

ప్రతినెలా 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి

సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

సిఐటియూ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ కి వినతి



**జహీరాబాద్, జూన్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజక వర్గం పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాలు 26 వేల వరకు ఇవ్వాలని ప్రతినెలా వచ్చే వేతనాలు ఏడవ తేదీలోపు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ ధరలను పెరుగుదలను పట్టించుకోకుండా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని, పెరిగిన ధరలతో వేతనాలు పెరగక కార్మికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలకు పెంచాలని ఏడో తేదీలోపువేతలు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హాస్పిటల్ వర్కర్స్ జహీరాబాద్ హాస్పిటల్ యూనియన్ అధ్యక్షుడు బండి సుధాకర్ నాయకులు పవన్ ఇతరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా





శివాలయం అభివృద్ధికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

శివాలయం మండప నిర్మాణానికి శంకుస్థాపన..

గతంలో దేవాలయం అభివృద్ధికి 16 లక్షల రూపాయల సొంత నిధుల విరాళం.



**జిన్నారం(ప్రజాజ్యోతి)** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని జీవన జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక శివాలయం మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్మాణానికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ బుక్క శ్రీకాంత్ కు చెక్కును అందజేశారు. గతంలోనూ ఆలయంలో సాలహారం నిర్మాణానికి 16 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరిలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తహశీల్దార్ ఆంథోనీ, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిరామల్ ఫార్మ పరిశ్రమలో మరో చారిత్రాత్మక వేతన ఒప్పందం

కార్మిక సంక్షేమం పట్ల సిఐటియు నిబద్ధతకు నిదర్శనం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

**జహీరాబాద్, జూన్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ మండల పరిధిలోని దిగ్వాల్ లోని పిరామల్ ఫార్మా పరిశ్రమలో సిఐటియు ఆధ్వర్యంలో మరో చారిత్రాత్మక వేతన ఒప్పందం సాధించడం జరిగిందని, కార్మికుల సంక్షేమం పట్ల సిఐటియు కు ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా ఈ వేతన ఒప్పందం ఈ పరిశ్రమంలో ఉంటుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. బుధవారం ఈ వేతన ఒప్పందం అయిన సందర్భంగా కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించి అగ్రిమెంటులో సాధించిన విజయాలను అంశాలను కూలంకషంగా వివరించిన సందర్భంగా కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలో ఈ రకమైన వేతన ఒప్పందం జరగడం గొప్ప విషయం అని ఈ ఈ వేతనం ఒప్పందం జరగడానికి కార్మికుల ఐక్యతనే కారణమని ఐక్యంగా ఉన్న కార్మికులను అభినందించారు. సరాసరిగా పరిశ్రమంలో పర్మనెంట్ కార్మికు లకు 14,700 పెరగడంతో పాటు ఎణాూ రూ 6 నుండి రూ 7.50 పెంపు, బోనస్ రూ 16000 - రూ 18000/- పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 25000నుండి రూ 50,000 పెంపు, ఊూ× రూ 4,5000/- నుండి రూ 10,00,000/- పెంపు ఈ రకంగా అనేక సౌకర్యాలు సాధించడం జరిగిందని ఈ వేతన ఒప్పందంకు సహక రించిన కార్మికులకు



అభినందనలు తెలిపారు. నిరంతరం సిఐటియు కార్మికుల కోసం కార్మికుల సంక్షేమం కోసం పోరాడు తుందని యాజమాన్యాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ వారి సంక్షేమానికి కట్టుబడ్డ ఏకైక సంఘం ఏఱబ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం, జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి నరసయ్య మహీంద్రా అండ్ మహీంద్రా మహీంద్రా ట్రాక్టర్స్ రాకూల్ యూనియన్ల నాయకులు నరేష్ మహేశ్వర్ సంగమేశ్వర్ ఆయా యూనియన్ల నాయకులు ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాల రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి::

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 17:-** జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో మార్చి-2026 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ డిసిసి జిల్లా స్థాయి సమీక్ష కమిటీ డి ఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ పాండు అధ్యక్షత వహించగా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ టి. సుధీర్ కుమార్ సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ ఏజీఎం/డీడీఎం కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు, ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో జిల్లా బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ కుమార్ సమగ్ర నివేదికను సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.3,499.21 కోట్లకు గాను 90.66 శాతం, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.6,816.57 కోట్లకు గాను 87.16 శాతం, మొత్తం అడ్వాన్సుల లక్ష్యం రూ.23,438.93 కోట్లకు గాను 92.81 శాతం సాధించినట్లు వివరించారు. అదేవిధంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు, తదితర రంగాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల అభివృద్ధికి బ్యాంకులు మరింత చురుకుగా వ్యవహరించి అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో






రుణాలు అందించడంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఆర్బీఐ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, బ్యాంకులకు కేటాయించిన గ్రామాల్లో ప్రధానమంత్రి జనసురక్ష పథకాలైన ప్రధాన్ మంత్రి జనధన్ యోజన, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన్ మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మరింత మంది లబ్ధిదారులను చేర్చాలని సూచించారు. అలాగే రీ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం, ఖాతాలను నిరంతరం సక్రియంగా నిర్వహించుకోవడం గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు, పశుసంవర్ధక, మత్స్యరంగ రుణాల కింద అర్హులైన రైతులు, లబ్ధిదారులకు మరింతగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, డీఆర్డీఏ, డీఐసీ తదితర విభాగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిత తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కవిత



**జహీరాబాద్, జూన్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ ప్రభుత్వ ఏరియా హాస్పటల్ 3 రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకుకాన్పుల విషయంలో జరిగిన సంఘటన పై సంబంధిత వైద్యులకు మందలించిన డి.సి.హెచ్.ఎస్, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. కౌన్సిలర్లు నామా స్రవంతి రవికిరణ్, ముజ్జిగ సుజిత విశ్వేశ్వర్లు, డి.సి.హెచ్ ఎస్ ను కలిసి గర్భిణీల సమస్యల పై త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించి నందుకు ధన్య వాదాలు తెలిపారు. ఆసుపత్రి లో యండి వైద్యులు 24 గంటలు అందు బాటులో ఉండేలా, రేడియాలజీ విభాగానికి చెందిన వైద్యుడు కూడా అనునిత్యం ఆసుపత్రి లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.అన్ని రకాల మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం లేవని వాటిని కూడా సమకూర్చా లని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ డాక్టర్ కిరణ్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే మాణిక్ రావు

గుంతలు పడిన రోడ్లకు వెంటనే మరమత్తులు చేపట్టాలి



**జహీరాబాద్, జూన్ 17(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజవర్గంలోని ఆర్ అండ్ బి ఉ పి ఆర్ రోడ్ల దుస్థితి పై అసెంబ్లీ లోను సంబంధిత అధికారులు మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అన్నారు. వెంటనే రోడ్లకు మరమ్మతులు చేస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేవి అని.. న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామ శివారులో గత మూడు రోజుల క్రితం గుంతలను తప్పించ బోయి కిందపడిన యువకుడి పై కంటైనర్ దూసుకెళ్లి మృతి చెందడం బాధాకరం. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేస్తే ఇలాంటి ఘటనలు జరిగేవి కావు. ఇప్పటికైనాసంబంధిత అధికారులు ప్రమాద కరంగా మారిన రోడ్లపై గుంతలను పూడ్చివేసి అధ్వానంగా మారిన వాటికి మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి అని అన్నారు.

## జోగిపేట ఎస్సై గిరి శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ సాయి కిరణ్




**అందోలు, జూన్ 17, (ప్రజాజ్యోతి):** జోగిపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై గిరి శ్రీకాంత్‌ను నేరడిగుంట సర్పంచ్ సాయి కిరణ్, గ్రామ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు.ల గ్రామ అభివృద్ధితో పాటు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ సహకారం అందించాలని సాయికిరణ్ కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసు–ప్రజల సమన్వయం అవసరమని వారు పేర్కొన్నారు. ఎస్సై గిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో చట్టబద్ధమైన పాలనను కొనసాగిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండంద ఈశ్వర్, గ్రామ పెద్ద వీరేశం, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్‌మాస్టర గంగారం తన మనవరాలిని ప్రభుత్వ పాఠశాలలో చేర్చారు. హర్షనీయం. ఎం. ఈ. ఓ. నాగారం శ్రీనివాస్



**కల్హే ర్. 17.జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వాసర్ ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ హెడ్‌మాస్టర గంగారం తన మనవరాలిని.ప్రైవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ సమక్షంలో బాలికను 4వ తరగతిలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రిటైర్డ్ హెడ్‌మాస్టర గంగారం ప్రభుత్వం పాఠశాలలో నాణ్యమైన, గుణాత్మక విద్య అందిస్తున్నదని, అందువల్ల మనవరాలిని ప్రభుత్వ బడిలో చేర్చడం ఆయన నిర్ణయం కావడం ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరావు, ఉప సర్పంచ్ విట్టల్రెడ్డి మరియు స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణలో ముందుండాలి

## వట్‌పల్లి పోలీస్ స్టేషన్, జోగిపేట సర్కిల్ కార్యాలయాల తనిఖీ





**అందోలు/వట్‌పల్లి, జూన్ 17, (ప్రజాజ్యోతి):** నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ పోలీసు సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా బుధవారం వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌తో పాటు జోగిపేట సర్కిల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి అధికారుల పనితీరును సమీక్షించారు. ముందుగా వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సందేశమిచ్చారు. కొత్త పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఆయన, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, రికార్డుల నిర్వహణ, కిట్ ఆర్టికల్స్ వినియోగంపై సమగ్ర తనిఖీ నిర్వహించారు.

**పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించిన ఎస్పీ, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా మిస్సింగ్ కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా నమోదవుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్ విధుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు.

**ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం అవసరం**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామ పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని పేర్కొన్నారు.

**డిజిటల్ వ్యవస్థలపై పూర్తి పట్టు సాధించాలి**

సీసీటీఎన్ఎస్–2.0, టీఎస్–కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ–సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్, సీఈఐఆర్, టెక్ డాటం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ తదితర ఆధునిక సాఫ్ట్‌వేర్‌లపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు డిజిటల్ రూపంలో నమోదు చేస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం



జోగిపేట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితిగతులను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారి పరిసర గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన**

నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని, దాబాలు, పెట్రోల్ బంకులు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా యజమానులను ప్రోత్సహించాలని ఎస్పీ ఆదేశించారు.

**సిబ్బంది పనితీరుపై ప్రశంసలు**

తనిఖీల అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం నేర్చుకుంటున్న నైపుణ్యాలు భవిష్యత్తులో సేవా కాలమంతా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణ లో అంకితభావంతో పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా వ్యవహరించాలని సూచించారు. వట్‌పల్లి పోలీస్ స్టేషన్, జోగిపేట సర్కిల్ కార్యాలయాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, సీఐ అనిల్ కుమార్, వట్‌పల్లి ఎస్ఐ శ్రీహరి, జోగిపేట ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా

**హైదరాబాద్ :** పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాల వయోపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

# మర్వేల్లిలో కూరగాయల మార్కెట్ పశువుల సంతకు శ్రీకారం

ఈ నెల 29న ప్రారంభం.. రైతులు, వ్యాపారులకు ఆహ్వానం

**అందోలు, జూన్ 17, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ఆర్థికాభివృద్ధికి దోహదపడే మరో ముందడుగుగా సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మర్వేల్లి గ్రామంలో నూతన కూరగాయల మార్కెట్‌తో పాటు పశువుల సంతను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 29వ తేదీ సోమవారం గ్రామ సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ మార్కెట్‌ను ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు, రైతులు, పశుపోషకులకు సౌకర్యవంతంగా ఉండేలా మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. అదే విధంగా పశువుల సంతలో ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేకలు తదితర పశువుల కొనుగోలు--అమ్మకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. దీంతో మర్వేల్లి గ్రామం పరిసర ప్రాంతాల పశు పోషకులకు ఒకే వేదికపై వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునే అవకాశం లభించనుంది. ఈ మార్కెట్‌కు సమీప గ్రామాల రైతులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై కొనుగోలు--అమ్మకాలు నిర్వహించవచ్చని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ, పశుసంపద ఆధారిత ఆర్థిక కార్యకలాపాలను



ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉత్పత్తులకు మెరుగైన ధర పొందాలని, పశుపోషకులు కూడా సంత ద్వారా ప్రయోజనం పొందాలని కోరారు. మర్వేల్లి మార్కెట్‌ను భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి రైతులకు స్థిరమైన వాణిజ్య వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 29న జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, రైతులు, వ్యాపారులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ధాబాలో అపరిశుభ్రతపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు





**నిబంధనల ఉల్లంఘనకు రూ.2,500 జరిమానా**

**అందోలు, జూన్ 17, (ప్రజాజ్యోతి):** అందోల్--జోగిపేట పురపాలక సంఘం పరిధిలోని ఓ ధాబా విషయంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదు అందడంతో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార భద్రత, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ తనిఖీల్లో పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ, వడ్డింపు విధానాలు, వంటశాల పరిశుభ్రత, సిబ్బంది శుభ్రత ప్రమాణాలు, సురక్షిత ఆహార నిర్వహణ పద్ధతులను అధికారులు పరిశీలించారు. వినియోగదారులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా వంశీ కిచెన్ నిర్వాహకులు, సిబ్బందికి పరిశుభ్రత పాటించడం, నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించడం, వంటశాల మరియు పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ధాబాలో నిబంధనల ఉల్లంఘన గుర్తించిన నేపథ్యంలో పురపాలక చట్టాల ప్రకారం రూ.2,500 జరిమానా విధించి వసూలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి పరిశుభ్రత, ఆహార నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. నిర్వాహకులకు అవసరమైన సూచనలు జారీ చేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించడం నిర్వాహకుల బాధ్యత అని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జ్ ప్రతిమ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కొరడా ఝుళిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ డి.ఎస్. చౌహాన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అడ్డుకున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హనుమకొండ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై తిరుగుబాటు అనివార్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారం భూపోరాట కేంద్రంలో నిర్మించిన "సురవరం సుధాకర్ రెడ్డి నగర్" సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత ఇల్లు లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లే తెలంగాణ విముక్తి సాధ్యమైందని, ప్రజా హక్కుల పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గుండ్లసింగారం కాలనీవాసులు ఎంతో దీక్ష, పట్టుదలతో కాలనీ నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కాలనీలో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా అధికారులతో, స్థానిక ఎమ్మెల్యేతో, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర